యాదగిరిగుట్టలో వైభవంగా నిత్యారాధనలు

ఊంజల్ సేవలో అమ్మవారికి హారతి ఇస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 9 : యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామివారి క్షేత్రంలో స్వామి, అమ్మవార్ల నిత్యారాధనలు వైభవంగా సాగాయి. శుక్రవారం ప్రధానాలయం వెలుపలి ప్రకార మండపంలో స్వామి, అమ్మవార్లను దివ్య మనోహరంగా అలంకరించి గజ వాహనంపై వేంచేపు చేసి కల్యాణోత్సవ సేవను జరిపారు. కల్యాణ మండపంలో స్వామి, అమ్మవార్లను వేంచేపు చేసి కల్యాణతంతు చేపట్టారు. లక్ష్మీసమేతుడైన నారసింహుడిని ఆరాధిస్తూ సుమారు గంటన్నరకు పైగా నిత్య తిరు కల్యాణ తంతు సాగించారు. స్వామి, అమ్మవార్ల నిత్యోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. తెల్లవారుజామునే ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతంతో స్వయంభూ నరసింహస్వామిని మేల్కొలిపారు. అనంతరం తిరువారాధన జరిపి, ఉదయం ఆరగింపు చేపట్టారు. ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్లకు నిజాభిషేకం జరిపారు. నిజరూప దర్శనంలో స్వయంభూ నారసింహస్వామి భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారికి తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన చేపట్టి భక్తులకు స్వామి, అమ్మవార్ల దర్శన భాగ్యం కల్పించారు. ప్రధానాలయం ముఖ మండపంలో ఉత్సవమూర్తుల పాదాల వద్ద 108 బంగారు పుష్పాల ఉంచి అష్టోత్తర నామాలు పఠిస్తూ అర్చించారు. అమ్మవారికి ఊంజల్ సేవోత్సవం నేత్రపర్వంగా సాగింది. ఆండాళ్ అమ్మవారిని పట్టు వస్త్రాలు, బంగారు, ముత్యాలు, వజ్రాభరణాలతో దివ్య మనోహరంగా అలంకరించిన అర్చకులు ఊంజల్ సేవలో తీర్చిదిద్ది తిరువీధుల్లో ఊరేగించారు. ఆలయ ప్రాకార మండపంలోని అద్దాల మండపంలో అమ్మవారి ఊంజల్ సేవను తీర్చిదిద్ది వేదమంత్ర పఠనాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆస్థాన విద్వాంసుల మంగళవాయిద్యాలు, మహిళా భక్తుల మంగళ నీరాజనాల నడుమ ఊంజల్ సేవతోత్సవం వైభవంగా సాగింది. రాత్రి స్వామివారికి తిరువీధిసేవ, దర్బార్ సేవ అత్యంత వైభవంగా చేపట్టారు. పాతగుట్టలో స్వామివారికి నిత్యారాధనలు అత్యంత వైభవంగా సాగాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు దర్శనాలు కొనసాగాయి. స్వయంభూ పంచనారసింహస్వామిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. తిరుమాఢవీధులు, క్యూ కాంప్లెక్స్ సందడిగా కనిపించాయి. సుమారు 6వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. అన్ని విభాగాలను కలుపుకొని స్వామివారి ఖజానాకు రూ.9,67,374 ఆదాయం సమకూరిందని ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి, ఈఓ భాస్కర్‌రావు తెలిపారు.

12న హుండీ లెక్కింపు

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామివారి హుండీని ఈ నెల 12న లెక్కించనున్నట్లు ఆలయ ఈఓ భాస్కర్‌రావు తెలిపారు. ఉదయం 7గంటలకు కొండ కింద వ్రత మండపంలోని హాల్ 2లో లెక్కింపు చేపట్టనున్నట్లు వెల్లడించారు.

చేనేతపై విద్యార్థుల బృందం అధ్యయనం

చేనేత సహకార సంఘంలో ఇక్కత్ పట్టు చీరెలను పరిశీలిస్తున్న విద్యార్థులు

భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 6 : చేనేత పరిశ్రమపై అధ్యయనం చేసేందుకు హైదరాబాద్‌లోని బేగంపేటకు చెందిన శాన్‌ఫ్రాన్సిస్ కాలేజీ విద్యార్థులు 80మంది శుక్రవారం భూదాన్ పోచంపల్లిని సందర్శించారు. ఈ సందర్భంగా చేనేత కార్మికుల గృహాలు, చేనేత మగ్గాన్ని పరిశీలించారు. చేనేత వస్త్రాల తయారీ విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. కార్మికుల స్థితిగతులు, వారు ఎదుర్కొంటున్న కష్టాలతోపాటు వ్యాపారం తీరుపై అధ్యయనం చేశారు. అనంతరం టూరిజం పార్క్‌లోని మ్యూజియాన్ని సందర్శించారు. చేనేత సహకార సంఘంలో ఇక్కత్ వస్త్రాలను తిలకించి కార్మికులకు పని కల్పించే తీరును తెలుసుకున్నారు. వీరికి ఫ్యాకల్టీ శిరీష, సంస్థ ప్రతినిధి జాకబ్ మార్గదర్శనం చేశారు.

గోదావరి జలాలు సాధించే వరకు పోరాటం : సీపీఎం

సమావేశంలో మాట్లాడుతున్న వేదిక కన్వీనర్ బాలరాజు

వలిగొండ, సెప్టెంబర్ 6 : మూసీ నది ప్రక్షాళన, బునాదిగాని, భీమలింగం కాల్వల ద్వారా గోదావరి జలాలను సాధించే వరకు పోరాటం చేయాలని మూసీ ప్రక్షాళన, గోదావరి జలాల సాధన వేదిక కన్వీనర్ మాటూరి బాలరాజు అన్నారు. మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మూసీ నది ప్రక్షాళన, గోదావరి జలాల సాధన కోసం నిర్వహించే పోరాటంలో ప్రజలందరూ భాగస్వాములైతే ప్రభుత్వంలో కదలిక వచ్చి నిధులు మంజూరు చేస్తుందన్నారు. మానవ వ్యర్థాలు, పరిశ్రమలు వెదజల్లే కాలుష్యకారక వ్యర్థ రసాయనాలు మూసీలోకి చేరి నీటిని కాలుష్యకాసారంగా మారుస్తున్నాయన్నారు. పరిశ్రమలు వెదజల్లే వ్యర్థ రసాయనాలు మూసీలో కలువకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు ఎండీ జహంగీర్, బట్టు రామచంద్రయ్య, సిర్పంగి స్వామి, కొండమడుగు నర్సింహ, కల్లూరి మల్లేశం, మేక అశోక్‌రెడ్డి, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, రాజయ్య పాల్గొన్నారు.

పిల్లలకు బలవర్ధక ఆహారం అందించాలి

యావాపూర్ తండాలో మాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగమణి

బొమ్మలరామారం, సెప్టెంబర్ 6 : పిల్లల ఎదుగుదలకు బలవర్ధకమైన ఆహారం అందించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగమణి అన్నారు. పోషణ మాసోత్సవంలో భాగంగా మండలంలోని యావాపూర్, మైలారం గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం దాణా, బాలామృతం, వివిధ పదార్థాలతో చేసిన వంటకాలకు ప్రదర్శించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు నాగమణి, సుల్తానా, ఏఎన్ఎం ఫరీదా, రోజా పాల్గొన్నారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వారిపై కేసు నమోదు

మోత్కూరు, సెప్టెంబర్ 6 : మోత్కూరు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని పలు గ్రామాల్లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇండ్లపై దాడులు చేసి కేసులు నమోదు చేసినట్లు సీఐ రవిచంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ అడ్డగూడూరు మండలం మానాయికుంటలో మద్యం నిల్వ చేసుకొని అమ్మకాలు చేస్తున్న ఇంటిపై దాడి చేసి 14 ఐబీ, 13 ఓసీ బాటిళ్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ చేసినట్లు తెలిపారు. వలిగొండ ప్రాంతంలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న ఇరువురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. మద్యం అక్రమంగా నిల్వ చేసినా, బహిరంగ ప్రదేశాల్లో సేవించినా చర్యలు తప్పవని హెచ్చరించారు.

జిట్టా అంత్యక్రియల్లో జేబుదొంగల చేతివాటం

భువనగిరి కలెక్టరేట్, సెప్టెంబర్ 6 : తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణారెడ్డి అంత్యక్రియల్లో జేబుదొంగలు చేతివాటం ప్రదర్శించారు. పట్టణంలోని బొమ్మాయిపల్లిలో శుక్రవారం నిర్వహించిన బాలకృష్ణారెడ్డి అంత్యక్రియల్లో పాల్గొన్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జనగాం పాండు జేబులోంచి రూ.13వేలను జేబుదొంగలు చోరీ చేశారు. అంత్యక్రియల అనంతరం జేబులో నగదు కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు పాండు తెలిపారు.

వ్యర్థ రసాయనాలతో పంటలు పండడం లేదు

- ఆర్డీఓకు రైతు ఫిర్యాదు

చౌటుప్పల్, సెప్టెంబర్ 6 : మండలంలోని ఖైతాపురం గ్రామంలో శివ పాలిమర్స్ ప్లాస్టిక్ పైపుల కంపెనీ వెదజల్లుతున్న వ్యర్థ రసాయనాలతో బోరుబావులు కలుషితమై పంటలు పండటం లేదని సమీప రైతు తగరం నాగరాజు శుక్రవారం ఆర్డీఓ శేఖర్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. కాలుష్యం మూలంగా పంట దిగుబడి రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఆ నీటిని తాగిన పశువులు రోగాల బారిన పడుతున్నాయని తెలిపారు. తక్షణమే కంపెనీపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం కృషి

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య
- కలెక్టర్‌తో కలిసి సామాజిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలను అడిగి తెలుసుకుంటున్న ప్రభుత్వ విప్ ఐలయ్య, కలెక్టర్ హనుమంతు కె.జెండగే

ఆలేరు టౌన్, సెప్టెంబర్ 6 : ప్రభుత్వ దవాఖానల్లో పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. కలెక్టర్ హనుమంతు కె.జెండగేతో కలిసి శుక్రవారం ఆలేరు సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఐలయ్య మాట్లాడుతూ పేదలకు విద్య, వైద్యం చేరువ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం 9నెలల్లో ఎన్నో కార్యక్రమాలు చేసిందన్నారు. ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ దవాఖానలు ఉండటం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని 50 పడకలకు మార్చేందుకు కృషి చేస్తానని, 10 పడకలుగా ఉన్న డయాలసిస్ సెంటర్‌ను 20 పడకలకు పెంచుతామని తెలిపారు. ప్రతిపక్షాలు సలహాలు, సూచనలు ఇస్తే ఆలేరును అన్ని విధాలుగా మొదటి స్థానంలో ఉంచేందుకు కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గంగమల్ల అశోక్, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, శ్రీనివాస్ రెడ్డి, ఎంఏ ఎజాస్, వెంకటేశ్వర్లు, బాలరాజు గౌడ్ పాల్గొన్నారు.

జిట్టా బాలకృష్ణారెడ్డికి నివాళి

యాదగిరిగుట్టలో జిట్టా బాలకృష్ణారెడ్డి ఫ్లెక్సీకి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న బీఆర్ఎస్ పట్టణ సెక్రటరీ జనరల్ నరహరి, నాయకులు

యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 6 : తెలంగాణ మలి దశ ఉద్యమకారుడు, రాష్ట్ర సాధన కోసం యువజన సంఘాలను ఏకం చేయడంలో కీలక పాత్ర వహించిన జిట్టా బాలకృష్ణారెడ్డి అకాల మరణం తీరని లోటని బీఆర్ఎస్ పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి అన్నారు. యాదగిరిగుట్టలోని అమరవీరుల స్తూపం వద్ద శనివారం జిట్టా ఫ్లెక్సీకి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిట్టా ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ నాయకులు ఆరె శ్రీధర్‌గౌడ్, రామస్వామి, భట్టాచార్యులు, క్రాంతి, వాసు, ఎస్‌కే బాబా, చిరంజీవి, భిక్షపతి, రాజశేఖర్, అయిలయ్య పాల్గొన్నారు.

వలిగొండలో జిట్టా బాలకృష్ణారెడ్డి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

వలిగొండ : జిట్టా బాలకృష్ణారెడ్డి మృతికి బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు, జర్నలిస్టులు, వివిధ పార్టీల నాయకులు సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళి అర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి, నాయకులు డేగల పాండరి, సత్యనారాయణ, ప్రభాకర్, అఫ్రోజ్, నరేశ్‌రెడ్డి, సుదర్శన్, శ్రీను, సత్యనారాయణరెడ్డి, యాదగిరి, వెంకన్న, స్వామి పాల్గొన్నారు.

రామన్నపేట : మండల కేంద్రంలో బాలకృష్ణారెడ్డి చిత్రపటానికి పలువురు నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు ఎస్‌కే చాంద్ మాట్లాడుతూ ఉద్యమ సమయంలో జిట్టా చేసిన పోరాటాలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో నాయకులు కూనూరు శ్రీనివాస్, అనంతకుమార్, ఆంజనేయులు, కృష్ణ, సైదులు, స్వామి, నర్సింహ పాల్గొన్నారు.

మట్టి గణనాథులను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలి

- ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

చౌటుప్పల్‌లో మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజు

భువనగిరి అర్బన్, సెప్టెంబర్ 6 : మట్టి గణనాథులను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పట్టణంలో శుక్రవారం 3వేల మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు కంకణబద్ధులు కావాలని, అందరూ మట్టి విగ్రహాలను పూజించాలని అన్నారు. అదేవిధంగా పట్టణంలోని రైతుబజార్‌లో జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ గంగాధర్ మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. బోయవాడ ప్రభుత్వ పాఠశాలలో ఈజీఏ గ్లాస్ కంపెనీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టాయిలెట్స్‌తో పాటు మౌలిక వసతులను ఎమ్మెల్యే ప్రారంభించారు. మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కమిషనర్ పి.రామానుజులరెడ్డి, వార్డు సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలను పూజించాలి

చౌటుప్పల్ : పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. భారత్ సేవా సహకార ఫోరం ట్రస్ట్ ఆధ్వర్యంలో పట్టణంలో శుక్రవారం మట్టి గణపతులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.నర్సింహారెడ్డి, బొబ్బిళ్ల మురళి, ఉజ్జిని మంజుల, కేవీబీ కృష్ణారావు పాల్గొన్నారు. అదేవిధంగా దాతల సహకారంతో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. దాచేపల్లి ప్రకాశ్, నాంపల్లి రమేశ్, కె.రాంరెడ్డి, తిరందాసు జగన్ పాల్గొన్నారు.

ఉచితంగామట్టి విగ్రహాల పంపిణీ

ఆలేరు టౌన్ : పట్టణంలోని మార్కండేయ దేవాలయంలో ఆసు యంత్రం సృష్టికర్త, పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతకింది మల్లేశం వినాయక మట్టి విగ్రహాలు పంపిణీ చేశారు. తెలంగాణ ధార్మిక పరిషత్ వంగపల్లి అంజయ్య స్వామి, వెంకటేశ్, కృష్ణ, సత్తి, శ్రీనివాస్, సిద్ధులు, రామకృష్ణ పాల్గొన్నారు.

వలిగొండ : బాశెట్టి శ్రీధర్ ఆర్థిక సహకారంతో మట్టి గణపతులను పంపిణీ చేశారు. ఆర్యవైశ్య సంఘం మండలాధ్యక్షుడు బచ్చు శ్రీనివాస్, పాండు, అమరేందర్, మనోహర్, శ్రీధర్, సంతోష్, హరిబాబు, లవకుమార్, రాజు పాల్గొన్నారు.

బీబీనగర్ : మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్న సురేశ్, శ్రీనివాస్

బీబీనగర్ : మండల కేంద్రంలో టైగర్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు పంజాల సురేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో 500 మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లగారి శ్రీనివాస్, ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి పంజాల సదానంద గౌడ్, మాజీ ఉప సర్పంచ్ దస్తగిరి, ప్రవీణ్, రఘు, వేణు, లింగేశ్, శ్రీశైలం, రాకేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : సహస్ర వేదిక్ సమితి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. సమితి సభ్యులు గిరిబాబు, యాదయ్య, సాగర్, శ్రవణ్‌కుమార్, యాదగిరి, యశ్వంత్, వెంకటేశ్, శివప్రసాద్ పాల్గొన్నారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో కార్మికుడు మృతి

భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 6 : మున్సిపాలిటీలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఓ వ్యక్తి మృతిచెందాడు. ఎస్ఐ భాస్కర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. అసోం రాష్ట్రం హైలకండి జిల్లా అయినాకల్ గ్రామానికి చెందిన విశాల్ రాయ్ (19) నారాయణగిరి గ్రామ పరిధిలోని మాస్ కంపెనీలో కోటింగ్ సెక్షన్ రూమ్‌లో కార్మికుడిగా పని చేస్తున్నాడు. శుక్రవారం పేపర్ ప్యాకింగ్ బాక్స్‌లకు వార్నిష్ పెయింటింగ్ కోటింగ్ వేస్తుండగా స్పార్క్‌తో మంటలు లేచి పెయింట్ బాక్సులకు అంటుకున్నాయి. అకస్మాత్తుగా మంటలు పెద్దగా రావడంతో కోటింగ్ సెక్షన్ రూమ్‌లో పనిచేస్తున్న విశాల్ రాయ్ అందులో చిక్కుకొని కాలి చనిపోయాడు. మృతుడి అన్న బిక్కీ రాయ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసున్నట్లు ఎస్ఐ భాస్కర్‌రెడ్డి తెలిపారు. మృతదేహాన్ని స్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

బీబీనగర్, సెప్టెంబర్ 6 : ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ ఎన్.రమేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన ఉప్పలంచి రమేశ్ (50) కిరాణం షాపుతోపాటు పాడి గేదెల వ్యాపారం చేస్తుంటాడు. వ్యాపారంలో ఆర్థిక ఇబ్బందులు తలెత్తి తీవ్రంగా నష్టపోయాడు. ఈ క్రమంలో జీవితంపై విరక్తి చెంది శుక్రవారం తన ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. రమేశ్ భార్య పుష్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ప్రాథమిక పాఠశాలకు బీరువా బహూకరణ

మల్లెగూడెం పాఠశాలకు బీరువా అందజేస్తున్న బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రాజు

రాజాపేట, సెప్టెంబర్ 6 : మండలంలోని మల్లెగూడెం ప్రాథమిక పాఠశాలకు బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన రాజు రూ.10వేల విలువైన బీరువాను శుక్రవారం బహూకరించారు. ఈ సందర్భంగా రాజుకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమవాణి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పాల సొసైటీ చైర్మన్ జెన్నెపల్లి బాలరాజురెడ్డి, అంగన్‌వాడీ టీచర్ అరుణారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

చేనేత సంఘం ఎన్నికల బరిలో 28మంది అభ్యర్థులు

భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 6 : పట్టణంలోని పద్మశాలి చేనేత కార్మిక సంఘం ఎన్నికల్లో భాగంగా శుక్రవారం నామినేషన్ల ఉపసంహరణ జరిగింది. అధ్యక్ష స్థానానికి ఆరుగురు నామినేషన్లు దాఖలు చేయగా.. ఏలె శ్రీనివాస్ నామినేషన్ ఉపసంహరించుకున్నారు. 8 జనరల్ డైరెక్టర్ల స్థానాలకు 19 మంది, రెండు మహిళా డైరెక్టర్ల స్థానాలకు నలుగురు బరిలో నిలిచారు. పోటీలో ఉన్న అభ్యర్థులకు గుర్తులు కేటాయించామని, అభ్యర్థులు ప్రచారం చేసుకోవచ్చని పద్మశాలి మహాజన సంఘం అధ్యక్షుడు సీత శ్రీరాములు, ఉపాధ్యక్షుడు అంకం మురళి, ప్రధాన కార్యదర్శి బాలరత్నం తెలిపారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం

ఆలేరు రూరల్ : పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని అంగన్‌వాడీ టీచర్లు అన్నారు. మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ టీచర్లు రమ, మనోరమ, అరుణ, వహిదాభాను, బాలమణి, రేణుక పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి యువకుడి బలవన్మరణం

వినోద్‌కుమార్ (ఫైల్)

అడ్డగూడూరు, సెప్టెంబర్ 6 : మండలంలోని వెల్దేవి గ్రామంలో పురుగుల మందు తాగి ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్ఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. వెల్దేవి గ్రామానికి చెందిన గంటా వినోద్‌కుమార్ (23) ఇంట్లో గొడవలతో మనస్థాపం చెంది గురువారం రాత్రి పురుగుల మందు తాగి తన అమ్మమ్మ కన్నెబోయిన పిచ్చమ్మకు ఫోన్ చేసి చెప్పాడు. ఈ విషయాన్ని ఆమె వినోద్ తల్లిదండ్రులకు తెలుపడంతో నార్కట్‌పల్లి కామినేని దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగరాజు తెలిపారు.

మహిళలను ఆర్థికంగా ప్రోత్సహించేందుకు ప్రత్యేక పథకాలు

- భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి


మహిళా క్యాంటీన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరి అర్బన్, సెప్టెంబర్ 6 : మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, ప్రత్యేక పథకాలు తీసుకొస్తుందని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మెప్మా ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి స్కీమ్ కింద శ్రీఆంజనేయ మహిళా సంఘానికి మంజూరైన రూ.4.20లక్షలతో పట్టణంలో ఏర్పాటు చేసిన క్యాంటీన్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో బలోపేతం కావాలని ప్రభుత్వం బ్యాంకుల సహకారంతో రుణాలు మంజూరు చేసిందన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మహిళలకు సూచించారు.

కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కమిషనర్ పి.రామానుజులరెడ్డి, వార్డు సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అందించాలి

- జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి

రామన్నపేట, సెప్టెంబర్ 6 : అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం అందిస్తూ అవగాహన కల్పించాలని జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం 7వ పోషణ మాసోత్సవాలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. గర్భిణులు, బాలింతలు, పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాల్లోనే పోషకాలతో కూడిన భోజనం వండి పెట్టాలన్నారు. బాలామృతం, గుడ్లు, ఇచ్చేటప్పుడు గడువు తేదీ చూసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రం నిర్వహణలో బాధ్యతయుతగా వ్యవహరించాలన్నారు. ఈ సందర్భంగా వివిధ పోషకాలతో కూడిన ఆహార పదార్థాలను ప్రదర్శించారు. అనంతరం జాతీయ విద్యా విధానంలో భాగంగా అంగన్‌వాడీ టీచర్లకు ప్రీ స్కూల్ కిట్ అందజేశారు. కార్యక్రమంలో సీడీపీఓ వెంకటరమణ, తాసీల్దార్ లాల్‌బహదూర్, ఎంపీడీఓ యాకూబ్‌నాయక్, ఏసీడీపీఓ సమీరా పాల్గొన్నారు.

'పోచంపల్లిని గ్రామ పంచాయతీగా మార్చాలి'

ఏకగ్రీవ తీర్మానం చేసిన అఖిలపక్ష నాయకులు

భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 6 : మున్సిపాలిటీగా ఉన్న భూదాన్ పోచంపల్లిని గ్రామ పంచాయతీగా మార్చాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశంలో నాయకులు తడక వెంకటేశం, భారత లవకుమార్ మాట్లాడారు. మున్సిపాలిటీగా మారడంతో 3వేల మంది ఉపాధి హామీ కూలీలు పనిని కోల్పోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ముక్తాపూర్, రేవణపల్లిని మున్సిపాలిటీలో చేర్చడంతో ఆ గ్రామాల్లో పెరిగిన ఇంటి పన్నులు, కొత్తగా నిర్మించే ఇంటి పర్మిషన్లు రుసుం చెల్లించలేక అవస్థలు పడుతున్నారని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోచంపల్లిని గ్రామపంచాయతీగా మార్చాలని ఏకగ్రీవ తీర్మానం చేశామని చెప్పారు. సమావేశంలో నాయకులు తడక వెంకటేశ్వర్లు, చిట్టిపోలు శ్రీనివాస్, యెన్నం శివకుమార్, భారత లవకుమార్, సీత వెంకటేశ్, ఏలె శ్రీనివాస్, సీత సత్యనారాయణ, యతినందం, శ్రవణ్‌కుమార్, పాండు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

'మోటార్ సైకిల్ యాత్రను విజయవంతం చేయాలి'